మందకొడిగా బార్లకు దరఖాస్తులు

ప్రజాశక్తి - కాకినాడ

మద్యం బార్లకు దరఖాస్తులు మందకొడిగా వస్తున్నాయి. ఈ మేరకు రెండు బార్లకు మరోసారి గడువు పెంచారు. కాకినాడ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి పరిధిలో జనరల్ కేటగిరి, గీత కులాల బార్లకు 2025-28 సంవత్సరాలకు కలెక్టరేట్‌లో డిఆర్ఒ 4 బార్లకు సంబంధించి లాటరీ పద్ధతిలో డ్రా తీశారు. ఈ సందర్భంగా డ్రాలో తగిలిన వారికి బార్లను మంజూరు చేశారు. రెండు బార్లకు ఒక్కొక్క దరఖాస్తు మాత్రమే వచ్చాయి. వాస్తవానికి ఒక్కో బార్‌కు 4 దరఖాస్తులు రావాల్సి ఉంది. దీంతో ఆ రెండు బార్లకు దరఖాస్తులు దాఖలు చేయడానికి వచ్చే నెల 1 సాయంత్రం 6 గంటల వరకు అవకాశం కల్పించారు. రెండో తేదీన ఉదయం 8 గంటలకు లాటరీ పద్ధతిలో డ్రా తీశారు.

వ్యాధుల పంజా..!

- గామాల్లో అధ్వాన్నంగా పారిశుధ్యం
- విజృంభిస్తున్న విష జ్వరాలు, డెంగీ
- ఆస్పత్రులకు పరుగులు తీస్తున్న బాధితులు
- నామమాత్రంగానే అధికారుల చర్యలు

జిజిహెచ్ సాధారణ వైద్య విభాగం వద్ద బారులు తీరిన రోగులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వాతావరణ మార్పులతో జిల్లాలో వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఏ ఇంటిలో చూసినా ఇద్దరు లేదా ముగ్గురు విష జ్వరాల భారిన పడుతున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం క్షిణిస్తుంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దీంతో దోమలు పెరిగిపోతున్నాయి. రోగాలకు ఆస్కారం ఏర్పడుతుంది. 'ఫ్రైడే డ్రైడే' 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాలను నిర్వహిస్తున్న పూర్తిస్థాయిలో ప్రజలకు అక్కరకు రావడం లేదు. దీంతో ప్రజలకు రోగాల బాధ తప్పడం లేదు.

జిల్లాలో వ్యాధులు ప్రభావం అధికంగా కనిపిస్తుంది. ప్రధానంగా దోమల విజృంభణ ఎక్కువయింది. జిల్లాలో వరదలు, వర్షాల ప్రభావంతో ఎక్కడికక్కడ వరద నీరు నిల్వ ఉండిపోవడంతో దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. మరోవైపున అధ్వాన్నంగా దర్శనమిస్తున్న పారిశుధ్యంతో దోమల వ్యాప్తి గణనీయంగా పెరుగుతుంది. దీంతో డెంగీ అధికంగా ప్రబలుతుంది. గతేడాది జిల్లాలో 6,586 డెంగీ పరీక్షలు నిర్వాహించగా 290 పాజిటివ్ కేసులు వెలుగులోకి వచ్చాయి. 2,18,011 మలేరియా పరీక్షలు చేయగా 5 పాజిటివ్ కేసులు వచ్చాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 3341 డెంగీ పరీక్షలు చేయగా 89 పాజిటివ్ కేసులు, 1,33,381 మలేరియా పరీక్షలు చేయగా 2 పాజిటివ్ కేసులు వచ్చాయి. ఇవి కేవలం అధికారికంగా నమోదయిన కేసులు మాత్రమే. వేలల్లో డెంగీ, వందల సంఖ్యలో మలేరియా కేసులు పలు ప్రయివేటు ఆసుపత్రులలో నమోదవుతున్నాయి. ఇవి లెక్కల్లోకి రావడం లేదు. ప్రస్తుతం డెంగీ లక్షణాలతో పలువురు ప్రయివేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. అయితే డెంగీని నిర్ధారించే పరీక్ష కేవలం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మాత్రమే ఉంది. ఈ నెలలో ఈ కేసులు ఇంకా అధికమయ్యే అవకాశం కనిపిస్తోంది.

మెడికల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులు

వ్యాధులతో ఆస్పత్రులు కిటకిట

ప్రస్తుత వాతావరణంలో పెద్ద మార్పులు కనిపిస్తున్నాయి. దీంతో సీజనల్ వ్యాధులు ఎక్కువయ్యాయి. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో వందల మంది వ్యాధులతో చికిత్స పొందుతున్నారు. గత పది రోజుల నుంచి జిజిహెచ్ వ్యాధిగ్రస్తులతో కిటకిటలాడుతోంది. జిల్లాలో ఉన్న అన్ని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ప్రాథమిక చికిత్స అనంతరం జ్వరాలు ఎక్కువగా ఉన్న వారిని కాకినాడ పెద్ద ఆసుపత్రికి పంపుతున్నారు. దీంతో ఆస్పత్రిలో ఒపి విభాగం వద్ద రోగులు క్యూ కడుతున్నారు. అయితే జిజిహెచ్‌పై ఎక్కువగా భారం పడుతుండడంతో కొంత సిబ్బంది కొరత ఉంది. దీంతో వైద్య సేవల్లో జాప్యం జరుగుతోంది.

ప్రయివేటు వైద్యంతో జేబులకు చిల్లు

ప్రయివేటు క్లినిక్‌లలో వైద్యం చేయించుకోలేక పలువురు సామాన్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేకపోవడంతో అనేకమంది రోగులు ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కేవలం ప్రాథమిక చికిత్సను మాత్రమే అందించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేటుకు పరుగులు తీస్తున్నారు. విష జ్వరాలు, డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతుంటే ప్లేట్లెట్ కౌంట్ తగ్గిపోయి ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందడంలో జాప్యం చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రయివేటు ఆసుపత్రులకు సైతం క్యూ కడుతున్నారు. దీంతో అక్కడ అదును చూసుకుని భారీగా ఖర్చుల పేరుతో సొమ్ములు లాగుతున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. మరోవైపు రక్త పరీక్షలు పేరుతో పెద్ద ఎత్తున జేబులకు చిల్లు పడుతుందంటూ రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయివేటు ఆసుపత్రులను డయాగ్నొస్టిక్ సెంటర్‌లను నియంత్రించడంలో అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు వెలివెత్తుతున్నాయి. అయితే గుర్తించిన ప్రాంతాలలో అధికారులు వ్యాధుల నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అరకొరగా సాగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బాలలతో మాట్లాడుతున్న బాలల పరిరక్షణాధికారి వెంకట్రావు

బాలలతో భిక్షాటన చేయించడం నేరం

ప్రజాశక్తి - కాకినాడ

బాలలతో బిక్షాటన చేయించడం చట్ట రీత్యా నేరమని జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్.వెంకట్రావు అన్నారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ సిబ్బంది, చైల్డ్ లైన్ 1098, కార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పరిసర ప్రాంతాల్లో వీధి బాలల గుర్తింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ డ్రైవ్‌లో నలుగురు పిల్లలను గుర్తించారు. పల్నాడు జిల్లా వినుకొండ ప్రాంతానికి చెందిన ఈ పిల్లల తల్లి దండ్రులు జీవన ఉపాధి కోసం ప్లాస్టిక్ డబ్బాలు, సామాన్లు అమ్ముకుంటూ, గ్యాస్ స్టవ్ రిపేర్ చేస్తూ కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద కొత్తూరు ప్రాతంలో నివాసం ఉంటున్నారు. గుర్తించబడిన నలుగురు పిల్లలలో ఒకరిని స్థానిక ఎంపిపి స్కూల్లో, మరోకరిని జడ్‌పి స్కూల్లో, మిగతా ఇద్దరు పిల్లలను స్థానిక అంగన్‌వాడీ స్కూల్లో చేర్పించామని వెంకట్రావు తెలిపారు. ఇకపై పిల్లలతో బిక్షాటన చేయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. తల్లిదండ్రుల నుంచి అంగీకార పత్రం తీసుకున్నట్లు తెలిపారు. బిక్షాటన చేస్తూ బాలలు ఎవరైనా కనిపించినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

మహిళా సంఘాలకు మెగా చెక్ అందజేత

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని 48 స్వయం సహాయక సంఘాలకు రూ.7.48 కోట్ల రుణాల మెగా చెక్కును ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అందజేశారు. శనివారం వేట్లపాలెంలోని డొక్కా సీతమ్మ కల్యాణ మండపంలో రుణమేళా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం కల్పించినందుకు మహిళలు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ చినరాజప్ప మాట్లాడుతూ మహిళలకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, కూటమి నాయకులు రాజా సూరిబాబురాజు, విత్తనాల వెంకటరమణ, మాజీ జడ్‌పిటిసి గుమ్మళ్ల రామకృష్ణ, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకె వెంకటేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు మెగా చెక్‌ను అందిస్తున్న చినరాజప్ప

సతీష్

శివశంకర్

ఉపాధ్యాయులైన సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని పల్లిపాలెం సచివాలయం-1, 2 వెల్ఫేర్ అసిస్టెంటు డిఎస్‌సిలో ర్యాంకులు సాధించారు. కాట్రేని కోన మండలం గచ్చకాయలపొరకి చెందిన సంగాని సతీష్ ఆరేళ్ల క్రితం వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. ఇటీవల ఆయన కాజులూరు మండలం పల్లిపాలెం సచివాలయంకు బదిలీపై వచ్చారు. అలాగే తాళ్ళరేవు మండలం నీలపల్లికి చెందిన కారడి శివశంకర్ కుమార్ గాడిమొగ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. ఇటీవల బదిలీపై కాజులూరు మండలం పల్లిపాలెం-2 వెల్ఫేర్ అసిస్టెంట్‌గా వచ్చారు. ఇటీవల జరిగిన డిఎస్‌సిలో సంగాని సతీష్ 57వ ర్యాంకు సాధించి స్కూల్ అసిస్టెంట్ గాను, శంకర్‌కుమార్ 8వ ర్యాంకు సాధించి గణితశాస్త్ర స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిపై ఆశక్తితో బిఇడి చేశామని, అయితే అప్పటి ప్రభుత్వం నిర్వహించిన సచివాలయ పోస్టులకు పరీక్షలు రాసి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లుగా ఎంపికయ్యామని అన్నారు. కానీ ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో డిఎస్‌సి పరీక్ష రాశామని తెలిపారు. ఈ సందర్భంగా వీరిని ఎంపిడిఒ రాంబాబు, తహశీల్దార్ రవీంద్రనాథ్‌ఠాగూర్, వ్యవసాయ అధికారి అశోక్, ఎంఇఒ డేవిడ్, పంచాయతీ కార్యదర్శి చాందిని, సిబ్బంది అభినందించారు.

సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు

-విద్యుత్ సరఫరాకు అంతరాయం
-పని చేయని జనరేటర్
-సెల్‌ఫోన్ లైట్లతో సభ్యులు నిరసన

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రజా సమస్యలను అధికారులు గాలికి వదిలేశారంటూ కౌన్సిలర్లు గళమెత్తారు. కౌన్సిలర్ల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌లో ఇన్‌ఛార్జ్ ఛైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవి అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశం అజెండాను ప్రారంభించే క్రమంలోనే వైస్ ఛైర్మన్ ఉబా జాన్‌మోజెస్, కౌన్సిలర్ కారణం రాజ్‌కుమార్, సేపెని సురేష్, పాలిక కుసుమ, రెడ్నం సునీత, జట్ల మోహన్ తదితరులు సాధారణ సమావేశం వేయకుండా అత్యవసర సమావేశం ఎందుకు వేశారని కమిషనర్‌ను నిలదీశారు. అజెండా కాపీని లిఖితపూర్వకంగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ శ్రీవిద్య అజెండాలో అంశాలు తయారీలో జాప్యం కావడంతో అత్యవసర సమావేశం నిర్వహించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. టెండర్లు పూర్తయి పనులు చేపట్టిన కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. దీనిపై ఇప్పటికే మూడు నోటీసులు ఇచ్చామని, తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషనర్ సమాధానం మిచ్చారు. గత సమావేశంలో కౌన్సిల్ దృష్టికి తెచ్చిన సమస్యలను ఏ మేరకు పరిష్కరించారో చెప్పాలని కౌన్సిలర్లు పట్టుబట్టారు. ఎఇ మినహా మిగిలిన అధికారులెవ్వరూ సరియైన సమాధానం ఇవ్వకపోవడంతో కౌన్సిలర్లు అసహనాన్ని వ్యక్తం చేశారు.

సెల్‌ఫోన్ లైట్లను వేసి నిరసన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్లు

సెల్‌ఫోన్ లైట్లతో నిరసన

కౌన్సిలర్లు, అధికారుల మధ్య జరుగుతున్న చర్చల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అయితే జనరేటర్ వేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. జనరేటర్ పనిచేయడం లేదని కమిషనర్ వివరణ ఇచ్చారు. పనిచేయని జనరేటర్‌కు నెల నెల 50 లీటర్ల డీజిల్ ఖర్చు ఎలా రాస్తున్నారని కౌన్సిలర్ నేతల హరిబాబు ప్రశ్నించారు. దీంతో కౌన్సిలర్లు తమ వద్ద ఉన్న సెల్‌ఫోన్ లైట్లను వేసి నిరసనకు దిగారు.

పారిశుధ్యం అధ్వానం

పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, లైటింగ్, నీటి సరఫరా లోపభూయిష్టంగా ఉందని, ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదంటూ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా శిలాఫలకాలు ఏర్పాటు చేయని అధికారులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఏర్పాటు చేయడాన్ని పలువురు కౌన్సిలర్లు తప్పుపట్టారు. వాద, ప్రతివాదనల అనంతరం అజెండాలో ఒక అంశాన్ని మినహా మిగిలిన అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తానని ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. శనివారం మండలంలోని చిన్న శంకర్లపూడి గ్రామంలో రైతులకి ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిందని, ఎరువులను రైతులకు సబ్సిడీపై అందిస్తుందని తెలిపారు. అనంతరం ఇటీవల కాలంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు చేసిన నిత్యావసర వస్తువులు, ఆధార్, రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సూర్యప్రభ, నాయకులు కొమ్ముల కన్నబాబు, మిరియాల శ్రీను, పంది దొరబాబు, చక్కపల్లి నవీన్, ఎఒ జోకా అమృత పాల్గొన్నారు.

బాధితులకు సరుకులు అందిస్తున్న ఎంఎల్‌ఎ సత్యప్రభ

ఎంపిడిఒ శ్రీలలితకు డిడిఒగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎంపిడిఒ డి.శ్రీలలిత డిడిఒగా ఉద్యోగోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్రీలలిత 2007లో గ్రూపు-1లో ఎంపికై కిర్లంపూడి, ప్రత్తిపాడు, సామర్లకోట, ఏలేశ్వరం, తణుకు మండలాలకు ఎంపిడిఒగా విధులు నిర్వర్తించారు. 2024 అక్టోబర్‌లో ఆమె పెద్దాపురం ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. డిడిఒగా ఉద్యోగోన్నతి పొందిన శ్రీలలితను శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఆమెను పూలమాలలు, సాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్‌రెడ్డి, పంచాయతీల కార్యదర్శులు బివివి.రమణ, ఎస్‌విఎస్‌ఎన్.మూర్తి, తృలికి దొరబాబు, ఎఎస్.ఫణికుమార్, బివివి.కళావతి ,అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ శ్రీలలితను సత్కరిస్తున్న సిబ్బంది

వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక చేసిన 20 మందికి ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, మండపాక అప్పన్నదొర, జీను మణిబాబు, అడబాల భాస్కరరావు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, నీలం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్‌ను అందజేస్తున్న ఎంఎల్‌ఎ నెహ్రూ

క్రీడాకారులకు బంగారు భవిష్యత్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

క్రీడల్లో రాణించిన యువతీ యువకులకు బంగారు భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత అన్నారు. క్రీడ దినోత్సవం పురస్కరించుకుని శనివారం కళాశాల ఆవరణలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులకు విద్యా, ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందన్నారు. క్రీడాకారులు మానసికంగా, శారీరకంగా ధృఢత్వం కలిగి ఉండి ప్రత్యేక గుర్తింపు పొందుతారని తెలిపారు. అనంతరం వివిధ క్రీడలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ ప్రయాగమూర్తి ప్రగడ, డాక్టర్ కె.సురేష్, వి.రామారావు, శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులను అందిస్తున్న ప్రిన్సిపల్ సునీత

నగదుతో వినాయక విగ్రహానికి అలంకరణ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని జగపతినగరం కొత్తపేట కాలనీలో గణేష్ అండ్ గద్వాల్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాన్ని రూ.8 లక్షలతో అలంకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది వినాయక చవితిని ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది వినాయక విగ్రహాన్ని నగదుతో అలంకరించినట్లు తెలిపారు.

వల్లభునికి రూ.2.36 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.2.36 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.1,44,380, అన్నదాన విరాళాల ద్వారా రూ.65,308, కేశఖండన ద్వారా రూ.7,720, తులాభారం ద్వారా రూ.600, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.18,015 వెరసి రూ.2,36,023 ఆదాయం సమకూరిందని తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

గిరిజనులకు అండగా ఉంటా: ముదునూరి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గిరిజనులకు ఏ కష్టం వచ్చినా ఎంఎంఆర్ ట్రస్టు అండగా ఉంటుందని ట్రస్ట్ ఛైర్మన్, నరసాపురం పార్లమెంట్ వైసిపి పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. శనివారం పెద్దిపాలెం పంచాయతీ కిత్తమూరి పేట భూముల నూకాలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అలాగే పెద్దిపాలెం గ్రామానికి చెందిన రాళ్ళ అప్పారావు అనారోగ్యంతో ఉండటంతో ఆయనను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ఎంఎంఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాకా చంటిబాబు, లొండబాబులు, విత్తనాల నాగేశ్వరరావు నానిపల్లి చంటి పాల్గొన్నారు.


బాధితుని కుటుంబానికి నగదును ఇస్తున్న ముదునూరి

విద్యతోనే ప్రగతి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఒక్క విద్య తోనే రాష్ట్ర ప్రగతి ముడిపడి ఉన్నందున బడి ఈడు పిల్లలను బడికి పంపాలని జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు సూచించారు. శనివారం రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 6- 14 మధ్యస్థ వయసు పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలన్నారు. ఒకవేళ పిల్లలు మధ్యలో బడి మానివేస్తే వారిని తిరిగి పాఠశాలలో చేర్పాలన్నారు. సంచార జాతుల పిల్లలను గుర్తించి వారిని దగ్గరలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పిస్తున్నట్లు వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ముద్రగడ గిరిబాబు

'వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'

ప్రజాశక్తి - రౌతులపూడి

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు కోరారు. శనివారం రౌతులపూడిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు సూపర్ సిక్స్ పథకాలను హామీ ఇచ్చాయని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన ఎరువులను సైతం అందుబాటులో ఉంచలేదని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నియోజకవర్గంలో వైసిపిని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి అంగూరి లక్ష్మీశివకుమారి, జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీలు, శరణం శ్రీనివాస్, సర్పంచులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని తాళ్లూరు, మురారి గ్రామాల్లో ట్రాక్టర్ ట్రాలీలను చోరీ చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివనాగబాబు తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజువోలుకు చెందిన బి.రత్నరాజు, కడియం మండలం జేగురుపాడుకు చెందిన ఎం.శ్రీను, పి.తరుణ్, ఎం.వినయ్‌కుమార్ ఒక ముఠాగా ఏర్పడి రైతులు తమ పొలాల వద్ద ఉంచిన ట్రాక్టర్ ట్రాలీలను దొంగిలిస్తున్నారని తెలిపారు. అనకాపల్లి జిల్లా నాతవరం, తూర్పు గోదావరి జిల్లా సమిశ్రి గూడెం నుంచి ట్రాక్టర్లను తెచ్చి పొలాల వద్ద ఉన్న మూడు ట్రాలీలను దొంగిలించారని వివరించారు. వీరిపై నిఘా పెట్టి నిందితులను అరెస్టు చేసి వారి నుంచి నేరానికి వినియోగించిన ట్రాక్టర్‌ను, ఒక మోటార్ సైకిల్‌తోపాటు, మూడు ట్రాలీలను, రూ.25 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని పెద్దాపురం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లరేవు

హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని నీలపల్లి పంచాయతీ మురళీనగర్‌లో పాలెపు శ్రీనివాస్‌ను హత్య చేసిన కేసులో యానాం కురసాంపేటకు చెందిన అంగాని రాజును కోరంగి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు.

బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో శృంగార వల్లభ స్వామిని దర్శించుకునేందుకు వెళుతున్న ఒక మహిళ మెడలో గుర్తు తెలియని దుండగుడు బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కుని పరారయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని కాండ్రకోటకు చెందిన ఒబిలిశెట్టి విజయలక్ష్మి తన తోడికోడలతో కలిసి శనివారం నడుచుకుంటూ వల్లభ స్వామిని దర్శించుకునేందుకు శనివారం బయలుదేరారు. ఉలిమేశ్వరం - చదలాడ మార్గ మధ్యలో ఉన్న పామాయిల్ తోట వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడ పట్టుకుని చంపుతానని బెదిరించి మెడలోని 4 కాసుల బంగారు పుస్తెల తాడు బలవంతంగా లాక్కుని పొలాల మీదుగా పరారయ్యాడు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.మౌనిక తెలిపారు.

20 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం చెక్ పోస్ట్ వద్ద 20 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. యానం నుంచి తెనాలికి అక్రమంగా లారీలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని సుంకరపాలెం చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - కిర్లంపూడి, పెద్దాపురం

నిరక్షరాస్యత నిర్మూలనకు వాలంటీర్లతోపాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిడిఒ బావిశెట్టి హరికృష్ణ కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అక్షరాంధ్రాలో ఎంపికైన వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన ప్రతి వాలంటీర్ కనీసం 10 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేలా బాధ్యత తీసుకోవాలన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సులువైన పద్ధతులను అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ శరకణం వేదకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ సత్యప్రసాద్, ఎపిఒ నాయుడు, టిడిపి నాయకుడు గుడాల రాంబాబు పాల్గొన్నారు. పెద్దాపురం మెప్మా కార్యాలయంలో అక్షరాంధ్రా కార్యక్రమానికి ఎంపికైన వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. మెప్మా సిఎం భ్రమరాంబ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, వయోజన విద్యా ప్రతినిధి ఆనందరావు పాల్గొని మాట్లాడారు. తమకు అప్పగించిన నిరక్షరాశ్యులను పూర్తిస్థాయిలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. వయోజన విద్య డిడి పోసయ్య మాట్లాడుతూ మొదటి విడతగా పట్టణ పరిధిలో 1500 మంది నిరక్షరాశులను గుర్తించామన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల మధ్య విద్యను నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా అధికారి రవిశంకర్, మెప్మా సిఇఒలు శ్రీదేవి, నర్గీస్ పాల్గొన్నారు.

ఆందోళన..ఆవేదన...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కూటమి ప్రభుత్వ తీరుపై ఆందోళనలు మిన్నంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల పింఛన్ల తొలగింపునకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. సంబంధిత వికలాంగులకు నోటీసులు జారీ చేసింది. దీంతో వికలాంగులు ఒక్కసారిగా రోడ్డెక్కారు. కలెక్టరేట్‌ల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చే పింఛనుతోనే జీవిస్తున్నామని, వైకల్యం ధృవీకరణ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే ఎలా బ్రతకాలంటూ ఉన్నతాధికారులను నిలదీశారు. దీంతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. నోటీసులు అందుకున్న వారు తిరిగి దరఖాస్తు చేసిన వారందరికీ సెప్టెంబర్‌లో ఇచ్చే పింఛన్‌ను యథాతథంగా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వికలాంగులకు కొంత ఊరట నిచ్చింది. మరోవైపు విద్యారంగ సమస్యలపై భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేపట్టారు. అయితే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని విద్యార్థుల వినతిని స్వీకరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపటతామంటూ హామీలు ఇచ్చారు.

ఎరువు..బరువు

ఖరీఫ్ సాగును బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. గత పంటకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల కోసం రైతన్నలు ఆందోళనలు చేసిన విషయం విధితమే. ఎట్టకేలకు పెట్టుబడి సమకూర్చుకుని సాగు ప్రారంభించే నాటికి అధిక వర్షాలు నాట్లను నట్టేట ముంచుతున్నాయి. మరోవైపు యూరియా కొరత గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. గంటల తరబడి సొసైటీలు, ఆర్ఎస్‌కెల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. ప్రస్తుత పరిస్థితిలో పంటకు యూరియా చల్లకపోతే నష్టాలు తప్పవనే భయం రైతులను వెంటాడుతోంది. రైతుల అవసరాలను గుర్తించి ఎరువులను అందించాల్సిన అధికారులు పూర్తి భిన్నంగా వ్యవహరించటం విమర్శలకు తావిస్తోంది. గత ఏడాది ఖరీఫ్ పంటకు కేటాయించినట్లుగానే ఈ ఏడాది జిల్లాకు సరఫరా చేసినట్లు గణాంకాలు చూపిస్తున్నారు. అయితే అధికంగా కొనుగోలు చేసింది ఎవరు, అవసరాలకు మించి నిల్వలు ఎవరి వద్ద ఉన్నాయో గుర్తించాల్సిన బాధ్యత రైతులపై ఉంది. ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా ఎరువుల కొరత లేకుండా అందించేలా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

వరద గోదావరి

గోదావరి వరదలు పరివాహక ప్రాంత ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. 2022లో జూన్ రెండో వారం మొదలుకొని సెప్టెంబరు వరకూ భారీ స్థాయిలో వచ్చిన వరదలు లంక గ్రామాలను రోజుల తరబడి జలదిగ్బంధానికి గురి చేశాయి. వరదల అనంతరం పర్యటనకు అప్పటి ముఖ్యమంత్రి బలహీనంగా ఉన్న ఏటిగట్ల పటిష్టతకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ హామీలు అమలు చేయటంతో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తాజాగా గోదావరికి వరద నీరు క్రమ క్రమంగా చేరుతోంది. గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదలు తోడవటంతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. తాజాగా కాటన్ బ్యారేజీ వద్ద ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. గడిచిన వారంలో గోదావరి వరద ఉధృతి ఘననీయంగా పెరగటం ఇది రెండోసారి. కూటమి ప్రభుత్వమైనా చిత్తశుద్ధితో బలహీనపడిన ఏటిగట్లను ఆధునీకరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కొండ దిగనంటున్న కూరగాయలు

కూరగాయల ధరలు కొండ దిగనంటున్నాయి. శ్రావణ మాసం వెళ్లినా టమోటా కేజీ రూ.50 చొప్పున, కిలో మిర్చి రూ.100 చొప్పున జరుగుతున్న విక్రయాలు కొనుగోలు దారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.100 మార్కు దిగిరానంటున్నాయి. ప్రతి ఏటా సీజన్‌లో ఉల్లి ధరలు పెరగటం పరిపాటి. ప్రస్తుతం ఆ స్థానాన్ని టమోటాలు భర్తీ చేశాయి. ఈ ధరలు నెల రోజులుగా ఆకాశాన్నంటటంతో సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. ప్రభుత్వం కనీసం నిత్యావసరాలైనా అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చెక్కును అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

జర్నలిస్టుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పిఠాపురం

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రిపోర్టర్ శివకృష్ణకు ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యుడు కె. సత్య, తదితరులు ఫెడరేషన్ నుంచి ఆర్థిక సాయాన్ని అందజేశారు. శనివారం పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి, కో ఆప్షన్ సభ్యులు గండేపల్లి బాబీ చేతుల మీదుగా ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, ఫెడరేషన్ సభ్యులు కె.రాంబాబు, సువర్ణం మణికంఠ, జోజిబాబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) ప్రత్తిపాడు
I.A.No.414/2021
O.S.No.244/2021

Between:-
దాడిశెట్టి సత్యన్నారాయణ అనే సత్తిబాబు మరియు ఇతరులు ...పిటిషనర్లు/వాదులు
మరియు
దాడిశెట్టి నాగరాజు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

ప్రకటన

పై నంబరు కేసును పై కోర్టులో వాదులు/పిటిషనర్లు రెస్పాండెంట్స్/ప్రతివాదులపై దాఖలు చేసినారు. 3వ రెస్పాండెంట్/3వ ప్రతివాది అయిన దాడిశెట్టి నాగేశ్వర్రావు తండ్రి సత్యన్నారాయణ అనే సత్తిబాబు, వీరవరం గ్రామం, కిర్లంపూడి మండలం,కు శ్రీయుత కోర్టు వారి నుండి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. 3వ రెస్పాండెంట్/3వ ప్రతివాది అయిన దాడిశెట్టి నాగేశ్వర్రావు హజరుకై గౌరవనీయ కోర్టువారు ది. **09-09-2025వ** తేదీ నాటికి వాయిదా వేసినారు. **ది.09-09-2025వ** తేదిన 3వ రెస్పాండెంట్/3వ ప్రతివాది పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా కాని హజరయి తన ఆక్షేపణలు తెలియజేయవలెనని, అట్లుకాని ఎడల పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరుపై)
బుగత వెంకట శివన్నారాయణ
అడ్వకేట్, ప్రత్తిపాడు
సెల్.9849064436

'బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం'

ప్రజాశక్తి - ఏలేశ్వరం, పెద్దాపురం

బాల్య వివాహాలు చట్టరీతాక్య నేరమని ప్రత్తిపాడు కోర్టు న్యాయమూర్తి లంక గోపీనాథ్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ శతాబ్దంలోనూ బాల్యవాహాలు జరగడం దురదృష్టకరమన్నారు. బాల్యవివాహాలు జరిపించిన, ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.చిట్టి బాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో సైతం బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే ఐసిడిఎస్ అధికారులకు, అంగన్ వాడీ కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు. ప్యానల్ అడ్వకేట్ అవసరాల దేవి మాట్లాడుతూ మహిళలకు కల్పించిన ప్రత్యేక చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుగతా శివ, చిట్టంశెట్టి పుల్లయ్య, న్యాయవాదులు బి.జాన్‌బాబు, ఎం.రత్న కుమారి, సిడిపిఒ పద్మావతి, పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ విజయ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె.దీప దైవకృప పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బాలికలు చిన్నవయసులో గర్భం దాల్చడం వల్ల అనేక శారీరక రుగ్మతలకు, ఆరోగ్య సమస్యలకు గురువు తారన్నారు. బాల్యవివాహాల నిరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సదస్సులో ఎంపిడిఒ డి.శ్రీలలిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తటవర్తి సత్యనారాయణ, ఎపిఎం సూర్యనారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ స్నిగ్ధ, న్యాయవాదులు దారా శ్రీనివాస్, మడికి రాంబాబు, వల్లిబాబు, ప్రభూజీ, దుర్గారావు, మూర్తి, గణేష్, విశాలాక్షి, బి.ప్రసాద్, చిన్న చంటి, దాసం శివ, పారా లీగల్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి గోపినాథ్

పెద్దాపురంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి దీపదైవకృప

గోల్డ్ సందువా చేపలతో అధికారులు, రైతులు

గోల్డ్ సందువా పంటతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సందువా చేప పంట అధిక దిగుబడి వస్తుందని సిఎంఎఫ్ఆర్ఐ ప్రిన్సిపల్ డాక్టర్ జో కిజా కుడన్, శాస్త్రవేత్త జయశ్రీ లోకా అన్నారు. శనివారం మండలంలోని పెదవలసల ప్రాంతంలోని ఫేస్ వన్ చెరువులలో కేంద్రీయ సముద్ర మత్స్య పరిశోధన సంస్థ(సిఎంఎఫ్ఆర్ఐ) ఆధ్వర్యంలో చేపట్టిన గోల్డ్ సందువా చేపల పంట చెరువులను సిఎంఎఫ్ఆర్ఐ సెంట్రల్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. సాధారణంగా ఈ సాగు 8 నెలల్లో 800 గ్రాములు నుంచి కేజీ వరకు పెరుగుతుందని అన్నారు. ప్రయోగాత్మకంగా నాలుగు నెలలకే సాగు చేయడం జరిగిందని అన్నారు. ఈ సాగు ద్వారా రైతు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకూ ఆదాయం పొందవచ్చునని తెలిపారు. పూర్తిగా సముద్రపు చేప అయినా ఉప్పు, చప్ప నీటిలోనూ సాగు చేయవచ్చునని తెలిపారు. దీంతోపాటు రైతులు సాధారణ చేపల సాగుతోపాటు రొయ్యలను సాగు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు నేరేడుమిల్లి ప్రకాశరావు, దడాల భైరవమూర్తి, సిఎంఆర్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIIth ADDITIONAL JUNIOR CIVIL JUDGE (Spl. JFCM for Proh. and Excise Court)), KAKINADA
O.S. No.550 / 2024

Between:
Batchu N.V.R. Sekhar ...Plaintiff
and
Neha Mehta & 2 others ...Defendants

Defendant No.2: HDFC Bank Ltd., rep. by its Branch Manager, Senapati Bapat Marg, Lower Parel (West), Mumbai - 400 013, Maharashtra State.

Defendant No.3: M/s. Datamatics Business Solutions Ltd., Plot No.B-5, Part-B, Crossline, MIDC Marol, Andheri (East), Mumbai - 400 093, Maharashtra State.

పై నెంబరు దావాలో షెడ్యూలు దాఖలా HDFC Bank Ltd. 100 షేర్స్ అనగా ఈ క్రింది షెడ్యూలు షేర్స్‌ను, అందలి బెనిఫిట్స్‌ను వాదివి అని డిక్లేర్ చేస్తూ ట్రాన్స్‌ఫర్ చేయించమని కోరుచూ పై దావా దాఖలుచేసి యున్నారు. సదరు దావాలో 2వ మరియు 3వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది.**11-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

Plaint Schedule:

S.No.	Folio No.	Certificate No.	Distinctive Nos.	No.of Shares
1	HB 457520	562804	174978301-174978400	100

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చక్కా N.V.S. శ్రీనివాస్
అడ్వకేట్, కాకినాడ, సెల్: 9848293766

అభివృద్ధి ఏదంటూ కౌన్సిలర్ల నిలదీత

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో అభివృద్ధి కేవలం ప్రకటనలకే పరిమితం అవుతుందని, ఆచరణలో కన్పించడం లేదని పలువురు కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు ఫ్లెక్సీలు కన్పిస్తున్నాయని, కానీ ఆ అభివృద్ధి క్షేత్ర స్థాయిలో కన్పించడం లేదని కౌన్సిలర్ పెదపాటి నాగేశ్వరావు ఆక్షేపించారు. స్థానిక ఎంఎల్ఎ, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మున్సిపల్ సమావేశంలో పాల్గొని ఏమైనా సూచనలు చేస్తారా? అని వైసిపి కౌన్సిలర్లు ప్రశ్నించారు. పట్టణ విస్తీర్ణం రోజు రోజుకీ పెరుగుతుందని, తద్వారా జనాభా అదేరీతిలో పెరుగుతుందని, అవసరమైన పారిశుధ్య సిబ్బందిని నియమించాలని కౌన్సిలర్ తలిశెట్టి వెంకటేశ్వర్లు కోరారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని కౌన్సలర్లు బోను దేవా, అల్లవరపు నగేష్, సోమరౌతు లలితాదేవి, రాయుడు శ్రీను విమర్శంచారు. కుక్కలు, కోతులు, పశువులు రోడ్లపైనే సంచరిస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులను నిలదీశారు. అనంతరం అజెండాలోని అంశాలను కౌన్సిలర్లు ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ నామ కనకారావు, ఎఇ అభిలాష్, టిపిఒ వల్లి ప్రియ, అకౌంట్ ఆఫీసర్ పద్మజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

ప్రజాదర్బార్‌కు సమస్యల వెల్లువ

ప్రజాశక్తి - తుని

పట్టణంలోని అమ్మాజీపేట సచివాలయంలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌కు సమస్యలతో ప్రజలు వెల్లువెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ యనమల దివ్య పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కోతులు, కుక్కలు, పశువులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, వాటివల్ల చిన్న పిల్లలు, వృద్ధులు గాయాల పాలౌవుతున్నారని అన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో సుమారు రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఇప్పటికే కొన్ని పనులు పూర్తయ్యాని, మరికొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. శానిటేషన్ మెరుగుదలకు రూ.70 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. డపింగ్ యార్డు కోసం రెండున్నర ఎకరాల భూసేకరణకు కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ నార్ల భువనసుందరి, టిడిపి నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ, మల్ల గణేష్, రత్నాజీ, కుసుమంచి శోభారాణి, గాంధీ సత్రం ఛైర్మన్ కుండల రామకృష్ణ పాలకవర్గ సభ్యులు దంతులూరి శివరామకృష్ణరాజు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభను చాటారు. పిఠాపురం రాజాస్ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, చదరంగం, బాడ్మింటన్ పోటీల్లో 11 కళాశాలలు పాల్గొన్నాయని కళాశాల ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు తెలిపారు. కబడ్డీలో తమ కళాశాల జి.శివ జట్టు మొదటి స్థానాన్ని, చదరంగంలో బి.దుర్గాప్రసాద్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమంగా రాణించిన క్రీడాకారులను ప్రిన్సిపల్‌తోపాటు, ఉపాధ్యాయులు అభినందించారు.

CHANGE OF NAME

I, **KUNDRAPU JANAKI ATCHYUTA SIVA SATYANARAYANA** (old Name), S/o. Appanna, R/o. D.No.16-40-2/1, Sambamurthy Nagar, Balavenkata Nagar, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District, A.P. I have changed my name from **KUNDRAPU JANAKI ATCHYUTA SIVA SATYANARAYANA** (old Name) to **KUNDRAPU JANAKI ATCHUTHA SIVA SATYANARAYANA** (new Name). This is for all records.

దస్తావేజులు పడిపోయినవి

పెద్దాపురం వరహాలయ్యపేటకు చెందిన మలిరెడ్డి వెంకటలక్ష్మి,భర్త.వెంకటరమణ, తెలియజేయునది ఏమనగా నాకు తూర్పుగోదావరి జిల్లా కడియం సబ్‌రిజిస్ట్రార్ కార్యలయ పరిది కడియంమండలం, కడియం గ్రామపంచాయితీ పరిది కడియం గ్రామం తాలూకు జిరాయితీ పల్లం సర్వే నెంబరు **635/1 లో** పురా **య.2-94** సెంట్లులో దరిమిలా రెవెన్యూ వారి రికార్డుల ప్రకారం వున్న సర్వేనెంబర్లు, **635/1ఎ, 635/2ఎ, 645/2హెచ్, 645/2 ఐ**,లలో దాఖలా సదరు దస్తావేజు రీత్యానేను క్రయంపొందిన ఉత్తరం వైపు **య.1-70** సెంట్లుకు ప్రస్తుత రెవెన్యూ రికార్డుల ప్రకారం **య.1-01సెంట్లు** వ్యవసాయ భూమి కలదు. ఈ భూమికి సంబందించిన దస్తావేజులు నెంబర్ **1146/2025** తీసుకుని **ది.19-08-2025వ** తేదీన రాజమండ్రి నుండి పెద్దాపురం ఆర్టీసీ బస్సులో వచ్చి చూసుకోగా దస్తావేజులు కనిపించలేదు. ఈ దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మలిరెడ్డి వెంకటలక్ష్మి
భర్త వెంకటరమణ, వరహాలయ్యపేట
పెద్దాపురం,తూ॥గో॥జిల్లా
సెల్.7780584198

IN THE COURT OF THE Ist ADDL SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No. 1/2024 in O.S.No.995/2014

Between:-
Inuganti Rangababu ...DHr/Plaintiff
And
Gantimalla Chittamani & another ...JDRs/Defendants

To.
JDR-1. Gantimall Chittamani, W/o. Apparao, D.No.2-110/8, Indrapalem, Kakinada.

పై నెంబరు అమలు గ్రంధములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.17-09-2025** తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయ డమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజిరావు
అడ్వకేట్, కాకినాడ
సెల్.9866211196

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No.10/2025 in O.S.No.397/2014

Between:
State Bank of Mysore, an Associate of State Bank of India, under State Bank of India (Subsidiary Bank) Act, 1959 and having its principle place of business at various places and one such branch at Bhanugudi Junction, rep. by its Branch Manager, Kakinada. ...DHr
and
Vasamsetti Apparao and others ...JDrs

To: **1: Vasamsetti Apparao**, S/o. Suryanarayana, Hindu, Business, D.No.3-17-44, Flat No.1 and 2, 1st Floor, Godarigunta, Kakinada.

2: Vasamsetti Sureshwar, S/o. Appa Rao, Doctor by Profession, D.No.3-17-44, Flat No.1 and 2, 1st Floor, Godarigunta, Kakinada.

పై నెంబరు అమలుగ్రంధములో 1వ మరియు 2వ JDRs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **22-09-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అమలుగ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RAMACHNADRAPURAM
O.S.68/2025

Between:-
మల్లిడి వీర్రాఘవరెడ్డి S/o.సత్యనారాయణ రెడ్డి,Age 47 years, D.No.8-123 వ్యవసాయం మరియు వ్యాపారం, పసలపూడి, రాయవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...వాది
మరియు
ఉర్రింకల శ్రీనివాసరావు, S/o. తాతారావు, Age 43 years, D.No.5-92, వ్యాపారం బచ్చువానిచెరువు, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...ప్రతివాది

దావాసమను

పై నెంబరు దావాలో వాది మల్లిడి వీర్రాఘవ రెడ్డి తనకు రావలసిన ప్రోనోటు **రూ.5,00,000/-**లకు గాను దావా మొత్తం **రూ.8,30,667/-లకు** నీపై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీయొక్క హాజరు నిమిత్తం పై నెంబరు దావాను **ది.16-09-2025** తేదికి పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున సదరు దావాలో నీకు ఏమైనా ఆక్షేపణలు, వాదనలు ఏమైన వుంటే వాయిదా రోజు ఉదయం **10.30 గంటలకు** పై కోర్టు నందు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి దాఖలు చేసుకోవలెను. లేనిచో నీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి)
కె.వి.వి.యస్.రామకృష్ణారెడ్డి
రామచంద్రపురం వాదితరపు అడ్వకేట్
ది.29/08/2025 సెల్.9441639225

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RAMACHNADRAPURAM
I.A.No.117/2025,
O.S.No.68/2025

Between:-
మల్లిడి వీర్రాఘవరెడ్డి S/o.సత్యనారాయణ రెడ్డి,Age 47 years, D.No.8-123 వ్యవసాయం మరియు వ్యాపారం, పసలపూడి, రాయవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...పిటీషనరు/వాది
మరియు
ఉర్రింకల శ్రీనివాసరావు, S/o. తాతారావు, Age 43 years, D.No.5-92, వ్యాపారం బచ్చువాని చెరువు, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది

నోటీసు

పై నెంబరు పిటీషనులో పిటీషనరు మల్లిడి వీర్రాఘవరెడ్డి నీయొక్క స్థరాస్థి D.No.5-83 గల R.C.C.డాబా ఇంటిని తోడ జప్తు చేయమని కోరుచు పై నెంబరు పిటీషన్ను దాఖలు చేసి యున్నాడు. సదరు పిటిషను **I.A.No.117/2025** నందు నీకు ఆక్షేపణలు గానీ వాదనలు గాని వుంటే పై కోర్టు నందు వాయిదా రోజు **ఉదయం 10.30** గంటలకు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హజరయి దాఖలు చేసుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి)
కె.వి.వి.యస్.రామకృష్ణారెడ్డి
రామచంద్రపురం వాదితరపు అడ్వకేట్
ది.29/08/2025 సెల్.9441639225

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.PNO.62/2012, O.S.No.38/2008

Between:-
రాయుడు వెంకట పద్మావతి,భర్త నగేష్, రామలింగరాజు నగర్, బండారులంక రోడ్డు, ఈదరపల్లి, అమలాపుం ...పిటిషనరు/డి. హెచ్. ఆర్
మరియు
1. కాండ్రేగుల సత్తిబాబు అనే సత్యనారాయణ(డైడ్)
2. కాండ్రేగుల కనకదుర్గ, భర్త(లేటు) సత్తిబాబు అనే సత్యనారాయణ, డో.నెం.1-12, సీతారామ పాలెం, నందంపూడి, అంబాజీపేట మండలం
3. కాండ్రేగుల గణపతి రవికాంత్, తండ్రి(లేటు) సత్తిబాబు అనే సత్యనారాయణ, డో.నెం.1-12, సీతారామపాలెం, నందంపూడి, అంబాజీపేట మండలం
4. పితాని నాగదుర్గ మల్లేశ్వరి, C/o.పితాని వెంకటేశ్వరరావు(రిటైర్డ్‌టీచరు) సీతారామపాలెం, నందంపూడి, అంబాజీపేట మండలం
5. కట్టా శ్రీ లక్ష్మి, భర్త గణేష్ , శ్రీరామపురం రామాలయం దగ్గర, అమలాపురం
...రెస్పాండెంట్లు/జె.డి.ఆర్.లు

వేలం ప్రకటన

దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం **2 టు 5 రెస్పాండెంట్లు/జె.డి.ఆర్.లు** సంపూర్ణస్వాధీన హక్కు భుక్తములలో వున్న యీ క్రింది షెడ్యూలు స్థిరాస్తి **ది.08-09-2025 సం॥** తేదీని ఉదయం **గం॥10.30ని॥ల** నుండి పైన తెలిపిన వారి కోర్టులో వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొన దలచినవారు పిటిషనరు ప్లీడరుగారిని గాని, కోర్టు అమీనా వారిని గాని సంప్రదించి వేలంపాట షరతులు తెలుసుకొనవలెను.

షెడ్యూలు

తూర్పుగోదావరిజిల్లా ప్రస్తుతం డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజిపేట మండలం, అంబాజిపేట సబ్‌రిజిస్ట్రరీ నందంపూడి గ్రామం పంచాయితీ, జిరాయితీ మెరక-డ్రై ఆర్.ఎస్.నెం. 36/2బి లోని 0-94సెంట్లులో 0-52సెంట్లులో 0-10సెంట్లు చ॥గ॥406 స్థలంలో నిర్మించబడిన ఆర్.సి.సి.డాబానకు హద్దులు.
తూర్పు :- నూకల బాలాజీ రాంబాబు స్థలం
దక్షిణం :- నూకల బాలాజీ రాంబాబు స్థలం
పడమర:- రోడ్డు
ఉత్తరం :- నందంపూడి పరమేశ్ స్థలం
ఈహద్దులు మధ్య 0-10సెంట్లు స్థలం అందలి ఆర్.సి.సి.డాబా ఫలవృక్షములు యీజిమెంటు హక్కులు సర్వం సహా.
డి. హెచ్. ఆర్.విలువ. రూ.5,00,000/-

మహ్మద్ ఇక్బాల్
పిటిషనరు తరపు న్యాయవాది
అమలాపురం అమలాపురం
ది.30-08-2025 సెల్.9848485961

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టులో
ఐ.ఎ.నెం.7/2021, ఓ.యస్.నెం.100/2009

Between:-
అయితం కోటసత్యం, తండ్రి సత్యం, హిందు, పురుషుడు, వయస్సు 76 సం॥లు., వేగేశ్వరపురం గ్రామము, తాళ్ళపూడి మండలము, తూ॥గో॥జిల్లా.
పిటీషనరు/వాది:-
And
1 అయితం దుర్గారావు, తండ్రి సత్యం, హిందు, పురుషుడు, వయస్సు 80 సం॥లు., వ్యవసాయం, రామాలయం ఎదురుగా వేగేశ్వరపురం గ్రామము, తాళ్ళపూడి మండలము, తూ॥గో॥ జిల్లా.
2 అయితం అచ్చమ్మ, భర్త దుర్గారావు, హిందు, స్త్రీ, వయస్సు 66సం॥లు., వేగేశ్వరపురం గ్రామము, తాళ్ళపూడి మండలము, తూ॥గో॥జిల్లా.
3 పెద్దిశెట్టి సూర్యకుమారి, భర్త రాయుడు, హిందు, స్త్రీ. వయస్సు 66 సం॥లు., గృహిణి, డోరు నెం.1-26, హుక్కుంపేట గ్రామము, గోపాలపురం మండలము, తూ॥గో॥జిల్లా.
4 ఆకుల ఉమా లక్ష్మి, భర్త నాగరాజు, హిందు, స్త్రీ. వయస్సు 45 సం॥లు.. గృహిణి. చర్చుకు ఎదురుగా, అప్పలరాజుగూడెం, టి.నరసాపురం మండలము.
5 అందే సూర్య చంద్రరావు, తండ్రి పెద నరసన్న, హిందు, పురుషుడు, వయస్సు 56 సం॥లు.డోరునెం4-17, పెనకనమెట్ట గ్రామము, కొవ్వూరు మండలము.
6 అందే గిరీష్ కుమార్, తండ్రి సూర్య చంద్రరావు, హిందు, విద్యార్థి, పురుషుడు, వయస్సు 35 సం॥లు.. డోరునెం.4-17. పెనకనమెట్ట గ్రామము, కొవ్వూరు మండలము.
7 అందే దుర్గాబాను శ్రీ కిరణ్, తండ్రి సూర్య చంద్రరావు, హిందు, పురుషుడు, విద్యార్థి, వయస్సు 29 సం॥లు. డోరునెం.4-17, పెనక నమెట్ట గ్రామము, కొవ్వూరు మండలము.
(6,7 ప్రతివాదులు మైనర్లు అయినందున గార్డియన్ తండ్రి అందే సూర్య చంద్రరావు 5వ ప్రతివాది)
8 ఇంటి నాగమణి, భర్త సుబ్బారావు, హిందు, స్త్రీ, గృహిణి, వయస్సు 74 సం॥లు., డోరునెం.2-56, జమ్మిచెట్టు వీధి, చాగల్లు, చాగల్లు మండలము.
9 ఎలుబండి అమ్మాజి అనే పాప, భర్త వెంకట సుబ్బారావు, వయస్సు 71 సం॥లు., డోరునెం. 4-67, పెనకన మెట్ట గ్రామము, కొవ్వూరు మండలము.
1,2,3,4,5,6,7,8,9 రెస్పాండెంట్లు/ప్రతివాదులు

3వ రెస్పాండెంటు/ప్రతివాది
పెద్దిశెట్టి సూర్యకుమారి, భర్త రాయుడు, హిందు, స్త్రీ, వయస్సు 66 సం॥లు., గృహిణి, డోరు నెం.1-26, హుక్కుంపేట గ్రామము, గోపాలపురం మండలము, తూ.గో. జిల్లా,

పై నెంబరు పిటీషను నందు 3వ రెస్పాండెంటు/ప్రతివాది అయిన పెద్దిశెట్టి సూర్యకుమారి, భర్త రాయుడు అను మీకు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా 3వ రెస్పాండెంటు స్వగ్రామము అయిన హుక్కుంపేట గ్రామమునకు ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు పోస్టు ద్వారా నోటీసులు పంపించిననూ మీరు బుద్ధి పూర్వకముగా నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము Substitute Service ద్వారా నోటీసు అమలు నిమిత్తం ఈ ప్రకటన వేయడమైనది. పై నెంబరు పిటీషను నందు మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల **ది. 09-09-2025** వ తేదీన ఉదయం **గం॥10.30ని॥లకు** పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమును తీర్మానించబడును.

(పై ప్రకటన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బి.భారతి
కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
ది.30-08-2025 సెల్.9490718855